RNI-TELTEL/2017/72695

# శుభ తెలంగాణ

3 జనవరి 2023

మంగళవారం | మేడ్చల్

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

సంపుటి : 5, సంచిక :304

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.


## ఇండోనేషియాలో భూకంపం..




హైదరాబాద్ : ఇండోనేషియాలోని ఉత్తర సుమ త్రా ప్రాంతంలో భూకంపం వచ్చిం ది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 4.2గా నమోదైంది. ఈవిషయాన్ని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ వెల్లడించింది. ఇవాళ సాయంత్రం 4 గంటల 10 నిమిషాలకు భూ కంపం వచ్చిందని తెలిపింది.

-మిగతా2లో

## ఇకపై కేసీఆర్ తెలంగాణకు పరాయివాడు, కిరాయివాడు

- సర్పంచుల సమస్యలపై ధర్నాకు పిలుపునిచ్చిన కాంగ్రెస్
- రేవంత్ రెడ్డి గృహనిర్బంధం
- అయినప్పటికీ వెళ్లేందుకు ప్రయత్నించిన రేవంత్
- పీఎస్ కు తరలించిన పోలీసులు
- కేసీఆర్ పై ధ్వజమెత్తిన టీపీసీసీ చీఫ్

-మిగతా2లో



హైదరాబాద్(శుభ తెలంగాణ): సర్పంచు ల సమస్యల నేపథ్యంలో తె లంగా ణ ముఖ్యమంత్రి కేసీఆర్ పై టీపీ సీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ధ్వజమె త్తారు. సర్పంచుల నిధుల సమస్య లపై కాంగ్రెస్ పార్టీ

## మళ్లీ రాజకీయాల్లోకి రాను, వాటిలో జోక్యం చేసుకోను



- ముందే రిటైర్ అయిపోయానని అనిపిస్తోందన్న మాజీ ఉప రాష్ట్రపతి
- తెలుగు రాష్ట్రాల్లో బూతుల రాజకీయాలు పెరగడం, దిగజారుడుతానానికి పరాకాష్ఠ అని వ్యాఖ్య
- ఇలాంటి వాళ్లు గెలవకుండా ప్రజలే తీర్పు చెప్పాలని సూచించిన వెంకయ్య

-మిగతా2లో

# స్వాతంత్ర్య ఫలం సిద్ధించలేదు

మనకు అన్ని వనరులు ఉన్నట్టే ఉంటాయి. కానీ ఏవీ రావు. వీ ఆర్ జాక్ ఆఫ్ ఆల్. మాస్టర్ ఆఫ్ నన్. బకెట్ నీళ్ల కోసం చెన్నై తండ్లాడాలా? తన్నీర్ తన్నీర్ అనే సినిమా రావాల్నా? దాని చూసి పండ్లు ఇకిలించడం తప్ప పరిష్కారాన్ని ఇప్పటికీ ఆలోచించని దుస్థితి.

- వనరులన్నీ ఉన్న దేశం చేరుకోవాల్సిన స్థాయికి చేరలేదు
- నెహ్రూ, అంబేద్కర్ సారథ్యంలో చక్కటి ప్రయాణం మొదలు
- దేశంలో అపారమైన భౌగోళిక, వాతావరణ, మానవ వనరులు
- అయినా పామాయిల్, పప్పులనూ దిగుమతి చేసుకుంటున్నాం
- ఈ దుస్థితి ఇలాగే కొనసాగాలా?.. ప్రతి ఒక్కరూ ఆలోచించాలె
- బీఆర్ఎస్‌లో ఏపీ నేతల చేరిక కార్యక్రమంలో సీఎం కేసీఆర్




హైదరాబాద్(శుభ తెలంగాణ):భారత ప్రజలకు స్వాతంత్ర్య ఫలాలు సిద్ధించలేదని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. అపార భౌగోళిక, వాతావరణ, మాన వ వనరులున్న దేశం చేరుకోవాల్సిన స్థాయిని అందుకోలేదని ఆవేదన వ్యక్తంచేశారు. 41 కోట్ల ఎకరాల సాగుభూమి ఉన్నా ఇప్పటికీ పామా యిల్, కందిపప్పు దిగుమతి చేసుకుంటున్నామ ని చెప్పారు. ఈ దుస్థితి ఇంకా కొనసాగాలో, నివారించాలో దేశ ప్రజలు ఆలోచించాలని ఆయన కోరారు. ఏపీకి చెందిన మాజీ ఐఏఎస్ తోట చంద్రశేఖర్, మాజీ మంత్రి రావెల కిశోర్‌బాబు, మాజీ ఐఆర్ఎస్ చింతల పార్థసారథి తదితరులు సోమవారం తెలం గాణ భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఏపీ శాఖను సీఎం కేసీఆర్ ప్రారంభిం చారు. అధ్యక్షుడిగా తోట చంద్రశేఖర్‌ను నియమించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ చేసిన ప్రసంగం ఆయన మాటల్లోనే.. బీఆర్ఎస్‌లో చేరి, పార్టీ ఎజెండాను యావత్ భారత దేశంలో వ్యాపింపజేయాలనే సదుద్దేశంతో మాజీ ఐఏఎస్ అధికారి, ఇటీవలి కాలంలో ప్రజా జీవితంలో చురుగ్గా పనిచేస్తున్న తోట చంద్రశేఖర్, మాజీ మంత్రి, బహుజన సిద్ధాంతంతో కాన్షీరాం, బాలయోగి వంటి మహానాయకులతో కలిసి పనిచేసిన నాయకుడు, నిమ్నవర్గాల గురించి అనుక్షణం తపించే నాయకుడు, మాజీ మంత్రి రావెల కిశోర్‌బాబు, మాజీ ఐఆర్ఎస్ చింతల పార్థసారథి, అనంతపురం నుంచి వచ్చిన కాపునాడు నాయకులు జేజే ప్రకాశ్, రమేశ్ నాయుడు, శ్రీనివాస్

-మిగతా2లో



## కాంగ్రెస్ శ్రేణుల గృహనిర్బంధాలు,అరెస్టులు

హైదరాబాద్(శుభ తెలంగాణ): టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశా రు. రేవంత్ హౌజ్ అరెస్టు అనంతరం.. పోలీసులు ఆయనను బలవం తంగా అదుపులోకి తీసుకున్నారు. ఈ అరెస్టుకు ముందు రేవంత్ రెడ్డి, పోలీసులతో వాగ్వాదానికి దిగారు. తన ఇంటికి వచ్చి అడ్డుకోవడం ఏంటీ అని ప్రశ్నిం చారు. తన పార్లమెంట్ నియోజకవర్గంలో

-మిగతా2లో

## తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీకి కొత్త ఛైర్మన్

- టీఎస్ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ గా ఈడిగ ఆంజనేయ గౌడ్
- కేసీఆర్ నుంచి నియామకపత్రాలను అందుకున్న గౌడ్
- గతంలో బీసీ కమిషన్ సభ్యుడిగా పని చేసిన అనుభవం

-మిగతా2లో





## పంజాబ్ సీఎం నివాసం వద్ద బాంబు గుర్తింపు

హైదరాబాద్(శుభ తెలంగాణ): పంజాబ్ ముఖ్యమంత్రి భగ వంత్ మాన్ నివాసం వద్ద బాంబు కలకలం రేగింది. చండీగఢ్ లో సీఎం నివాసా నికి కిలోమీటరు దూరంలో హెలిప్యాడ్ వద్ద బాంబును గుర్తించారు. వెంటనే బాంబు డిస్పోజబుల్ స్క్వాడ్ కు సమాచారం

-మిగతా2లో

## వైభవంగా వైకుంఠ ఏకాదశి

### భక్తజన సంద్రంగా పుణ్యక్షేత్రాలు

### యాదగిరిగుట్టలో తొలిసారి ఉత్తర ద్వార దర్శనం

హైదరాబాద్(శుభ తెలంగాణ): :వైకుంఠ ఏకాదశి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. సోమ వారం తెల్లవారు జామునుంచి రాత్రి వరకు భక్తులు ఉత్తర ద్వారం నుంచి స్వామివారిని దర్శించుకొని తరించారు. భక్తులు భారీగా తరలిరావడంతో ఆలయాలన్నీ కిటకిటలా డాయి. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ప్రధానాలయం, పాతగుట్ట క్షేత్రంలో సోమ వారం వైకుంఠ ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ పునఃప్రారంభం అనంతరం దేవస్థాన చరిత్రలో తొలిసారిగా ప్రధానాలయంలోని ఉత్తర ద్వారం గుండా ఉదయం 6:48 గంటలకు స్వామివారు వైకుంఠనాథుడిగా భక్తులకు దర్శనమిచ్చారు. దేవాదాయ శాఖ మంత్రి



-మిగతా2లో

## ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడిగా తోట చంద్రశేఖర్




హైదరాబాద్(శుభ తెలంగాణ): ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడిగా తోట చంద్రశేఖర్ ను తెలం గాణ సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ లో పార్టీ బలోపేతం కోసం కృషిచేయా లని ఆయనకు సూచించారు.

-మిగతా2లో

## టీనేజ్‌లో గాంధీని విమర్శించేవాడిని

హైదరాబాద్(శుభ తెలంగాణ): ఇటీవల రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో పాల్గొ న్న కమల్ హాసన్.. ఇవాళ ఆయనతో సమావే శమ య్యారు. రైతులు, చైనా, రాజకీయాలు వంటి

-మిగతా2లో



## పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో తుగ్లక్ నిబంధనలు

- నిబంధనలకు వ్యతిరేకంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్న బండి సంజయ్
- పోలీస్ అభ్యర్థుల జీవితాలతో చెలగాటమాడుతోందని మండిపాటు
- ఇప్పటికైనా నిబంధనలను మార్చాలని డిమాండ్

హైదరాబాద్(శుభ తెలంగాణ): తుగ్లక్ నిబంధనలతో రాష్ట్ర ప్రభుత్వం పోలీసు అభ్యర్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మండిపడ్డారు. తెలంగాణ పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు నిర్వాకంతో వేలాది మంది అభ్యర్థులు అర్హత కోల్పోయారన్నారు. పోలీసు నియామకాల పరీక్షల్లో లోపాలు, అవకతవకలను సవరించాలని లక్షలాది మంది అభ్యర్థులు కోరుతున్నా, ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఈ విషయంపై తాను లేఖ రాసినా ప్రయోజనం లేదని బండి సంజయ్ చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై పరీక్షల నిర్వహణలో లోపాలు, దేహదారుఢ్య పరీక్షల నిబంధనలు సడలించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.



శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
మంగళవారం | మేడ్చల్
3 జనవరి 2023
www.subhatelangana.in



# స్వాతంత్ర్య ఫలం సిద్ధించలేదు

-మొదటి పేజీ తరువాయి

నాయుడు, రామారావుకు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సోదర సోదరీ మణులకు నా హృదయపూర్వక నమస్కారాలు.

**ప్రజల కోరిక నెరవేరలేదు..**

స్వాతంత్రానికి పూర్వం రాజకీయాలంటే త్యాగం. రాజకీయాలంటే జీవితాలను, కుటుంబాలను, అవసరమైతే ప్రాణాలను త్యాగం చేసిన ఘటనలు మన భారత సమాజంలో జరుగుతుండేవి. స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లలో నాటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ఆధ్వర్యంలో, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మార్గనిర్దేశనంలో ఒక చక్కటి రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకొని కార్యకలాపాలు మొదలు పెట్టుకున్నం. ఒక చక్కటి ప్రయాణం మొదలైంది. వార్షిక ప్రణాళికలు, పంచవర్ష ప్రణాళికలు, ఒక విజన్, ఒక డైరెక్షన్, ఏ పద్ధతిలో ఈ దేశం ముందుకు వెళ్లాలో మార్గం వేసుకోవడానికి చాలా ప్రయత్నాలు జరిగాయి. కొన్ని బాటలు పడ్డాయి. ఆ బాటల్లో కొనసాగుతూ వచ్చాం. తదనంతర కాలంలో రాజకీయాల్లో, ప్రజా జీవితంలో అనేక మార్పులు వచ్చి నేడు మన కండ్ల ముందున్న సమాజం ఆవిష్కృతమైంది. 50 ఏండ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో నేను చూసిన, ప్రత్యక్ష అనుభవం కలిగిన, చదువుకున్న, నేర్చుకున్న, నాకు అవగాహన కలిగిన భారతదేశం ఏ దశకు చేరుకోవాలో ఆ దశకు చేరుకోలేకపోయింది. స్వాతంత్ర్య ఫలం, ప్రజల కోరిక నెరవేరలేదు.

**దేశంలో అద్భుతమైన వనరులు**

స్వాతంత్ర్య ఫలాలు అందలేదని చెప్పడం చాలా బరువైన మాట. ఆ మాట ఎందుకు అంటున్నానో వివరణ ఇవ్వాల్సిన బాధ్యత కూడా నా మీద ఉన్నది. ఇందుకు అనేక ఉదాహరణలు ఉన్నాయి.

1) వ్యవసాయ అనుకూల భూమి: విస్తీర్ణంలో అమెరికా మన దేశంకన్నా రెండు రెట్లు పెద్దది. చైనా ఒకటిన్నర రెట్లు పెద్దది. కానీ అమెరికా భూభాగంలో 29 శాతం మాత్రమే వ్యవసాయానికి అనుకూలం. చైనా మనకన్నా పెద్దగా ఉన్నా అక్కడ కేవలం 16 శాతం మాత్రమే సాగు యోగ్యమైన భూమి ఉంది. అదే మనదేశంలో 50 శాతం భూమి వ్యవసాయానికి అనుకూలంగా ఉంది. మన దేశ భూభాగం 83 కోట్ల ఎకరాలు కాగా, ఇందులో సుమారు 41 కోట్ల ఎకరాలు వ్యవసాయానికి అనుకూలంగా ఉంది. సాగు బాగా జరగాలంటే దానికి ఇంకొన్ని అనుకూలతలు కావాలి.

2) సూర్యకాంతి:
ప్రపంచంలో ఏ దేశంలోనూ లేనంతగా సూర్యకాంతి మనదేశంపై విస్తారంగా, అపారంగా పడుతున్నది. సూర్యకాంతితోనే కిరణజన్య సంయోగ క్రియ జరిగి మంచి పంటలు వస్తాయి. ఆ శక్తి మన దగ్గర విస్తారంగా ఉన్నది.

3) వాతావరణ మండలాలు: దేశంలో మూడు రకాల వాతావరణ, పర్యావరణ మండలాలు ఉన్నాయి. ఆగ్రో ట్కక్లైమెటిక్ జోన్స్ ఉన్నాయి. సముద్ర తీరాన ఉండే తేమ ప్రాంతాలు గానీ.. ల్యాండ్ లాక్డ్ స్టేట్స్ తెలంగాణ, మధ్యప్రదేశ్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, జార?ండ్ వంటివిగానీ.. అతి శీతలంగా ఉండే హిమాచల్, పంజాబ్, కశ్మీర్ హిమాలయ సానువుల ప్రాంతాలుగానీ ఉన్నాయి. దేశంలో ఆపిల్స్ మొదలు మామిడి కాయల వరకు అన్నీ పండుతాయి.

4) నీళ్లు: దేశంలో కురిసే వర్షపాతం 4వేల బిలియన్ క్యూబిక్ మీటర్లు. అంటే 1.40 లక్షల టీఎంసీల వర్షం కురుస్తుంది. ఇది కేంద్ర ప్రభుత్వానికి చెందిన సెంట్ర ల్ వాటర్ కమిషన్ ఇచ్చిన లెక్క. 70 వేల టీఎంసీల నీళ్లు ఆవిరిగా మారిపోతున్నది. భూగర్భంలో కావొ చ్చు, నదీజలాల్లో ఉండేవి కావొచ్చు శుద్ధమైన నీరు 70వేల టీఎంసీలు దేశానికి అందుబాటులో ఉన్నాయి. అతివృష్టి పడితే అంతకుమించి నీటి సౌలత్ ఉన్నది.

5) మానవ వనరులు: భూమి ఉంది. సూర్యకాంతి ఉంది, పంటలు పండే పర్యావరణ మండలాలు ఉన్నాయి, నీళ్లు ఉన్నాయి, వాటికి తోడుగా పనిచేసే మానవసంపద.. 139 కోట్లమంది ప్రజలు ఉన్నారు. వ్యవసాయం చేయడానికి నైపుణ్యాభివృద్ధి వంటి గొప్ప గొప్ప పదాలు అవసరం లేదు. తగిన పద్ధతిలో ప్రోత్సహిస్తే దేశం ప్రపంచంలోనే బెస్ట్ ఫుడ్ చైన్ కలిగిన దేశంగా ఉండాలి. కానీ రైతులు 13 నెలలపాటు దేశ రాజధాని సరిహద్దుల్లో ధర్నాలు చేస్తున్న పరిస్థితిని మనం కళ్లారా చూస్తున్నం. మన పిల్లలు మెక్‌డొనాల్డ్ బర్గర్లు, పిజ్జాలు తినడం చూస్తున్నాం. వాస్తవానికి మనకున్న కండిషన్లకు, పరిస్థితికి, మనుషులకు, వాతావరణానికి, సహజ వనరులకు ప్రపంచవ్యాప్తంగా మాకు ఇండియన్ ఫుడ్ కావాలనే డిమాండ్ రావాలి. బెస్ట్ ఫుడ్‌చైన్, ఫ్రెష్ ఫుడ్‌చైన్ ఉండాలి. కానీ ఆ పరిస్థితి ఉన్నదా? మన దగ్గర వ్యవసాయాన్ని, దాని అనుబంధ పరిశ్రమలైన ఫుడ్‌ప్రాసెసింగ్ రంగాన్ని బలోపేతం చేస్తే రైతాంగం, ఆ ఆహారపరిశ్రమల్లోని ఉద్యోగులతో దేశంలో ఒక ప్రత్యేకమైన వాతావరణం ఉండేది. కానీ, దురదృష్టం ఏమిటంటే ఇప్పుడు రూ.లక్ష కోట్ల విలువైన పామాయిల్‌ను దేశం దిగుమతి
చేసుకుంటున్నది. కందిపప్పు లాంటి పప్పులనూ దిగుమతి చేసుకుంటున్నది. దేశం ఎందుకు ఇలా వంచించబడుతున్నది. ఈ దుస్థితి ఇలాగే ఉండాలా? ఇలాగే కొనసాగాలా? లేదా ఇది నివారించబడాలా? ఈ దేశంలోని యువత, ప్రజాజీవితంలో ఉన్న ప్రతి ఒక్కరూ దీనిపై ఆలోచించాలని కోరుతున్నా.' అని సీఎం కేసీఆర్ చెప్పారు.

# కాంగ్రెస్ శ్రేణుల గృహనిర్బంధాలు,అరెస్టులు

-మొదటి పేజీ తరువాయి

కూడా తిరగొద్దా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్నా చౌక్ కు వెళ్తున్నట్లు చెప్పానా అని పోలీసులను నిలదీశారు. నిరసన తెలపడానికి కూడా హక్కు లేదా అని అడిగారు. తాను ఇంట్లో నుంచి బయటికి రావడానికి కూడా అనుమతి కావాలా అని రేవంత్ రెడ్డి అన్నారు. అంతకుముందు రేవంత్ రెడ్డి ఇంటికి వచ్చిన ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయా రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ విషయంపైనా ఆయన పోలీసులు ఏకిపారేశారు. ఆమెను ఎక్కడ్నుంచైతే తీసుకెళ్లారో అక్కడికి తీసుకురండి అని డిమాండ్ చేశారు. సర్పంచులకు తెలియకుండా రూ.35వేల కోట్లు దారి మళ్లించారన్న రేవంత్ రెడ్డి... 8ఏళ్లు పూర్తయినా అమరవీరుల స్థూపం పూర్తి కాలేదని ఆరోపించారు. అసలు తనను ఏ బేసిస్ మీద అరెస్ట్ చేస్తున్నారో చెప్పాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన్ను పోలీసులు బలవంతంగా పోలీసుల జీపులోకి ఎక్కించుకొని అక్కడ్నుంచి వెళ్లిపోయారు.

**బొల్లారం పీఎస్ ముందు కాంగ్రెస్ ఆందోళన**

సర్పంచుల నిధుల సమస్యలపై ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించేందుకు సిద్ధమైన కాంగ్రెస్ టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేసి బొల్లారం పీఎస్ కి తరలించారు. దీంతో బొల్లారం పోలీస్ స్టేషన్ వద్ద కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనకు దిగారు. సీఎం డౌండాం అంటూ నినాదాలు చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా ధర్నా చేస్తుంటే ప్రభుత్వం అనుమతి ఇవ్వకుండా గృహనిర్బంధాలు చేస్తూ అరెస్టులు చేయడం దారుణమని మండిపడ్డారు. వెంటనే రేవంత్ రెడ్డిని విడుదల చేయాలని, లేని పక్షంలో ఆందోళన మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. సర్పంచుల నిధుల సమస్యలపై కాంగ్రెస్ పోరాటాన్ని అణిచివేసేందుకు ప్రభుత్వం కుట్ర చేయడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**పోలీసులు మాతో దురుసుగా ప్రవర్తించిన్రు: విజయారెడ్డి**

బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ ఎదుట కాంగ్రెస్ నేతలు ఆందోళనకు దిగారు. పోలీస్ స్టేషన్లో తమతో సీఐ అసభ్యంగా మాట్లాడారని ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి ఆరోపించారు. బంజారాహిల్స్ సీఐ కార్పొరేటర్ గా తన పట్లనే ఇలా దురుసుగా ప్రవర్తిస్తే.. సామాన్య మహిళలు పోలీస్ స్టేషన్ కు వస్తే పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. బంజారాహిల్స్ పోలీసుల తీరు అభ్యంతరకరంగా ఉందని, వారు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని కలిసేందుకు ఆయన ఇంటికి వెళితే తమను అరెస్టు చేశారని ఆందోళన వ్యక్తంచేశారు. ఎందుకు అరెస్టు చేశారని అడిగితే పోలీసుల నుంచి సరైన సమాధానం రాలేదన్నారు.

**రేవంత్ హౌస్ అరెస్ట్**

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. గ్రామ పంచాయితీలకు నిధుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి నిరసిస్తూ టీపీసీసీ ఆధ్వర్యంలో ఇవాళ ఇందిరాపార్క్ వద్ద ధర్నాకు కాంగ్రెస్ పిలుపునిచ్చింది. దీంతో ముందస్తుగా పోలీసులు రేవంత్ రెడ్డిని గృహనిర్బంధం చేశారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ కు చెందిన కీలక నాయకుల ఇంటి వద్ద కూడా పోలీసులు మోహరించారు. వారిని గృహ నిర్బంధం చేశారు. అంతేకాదు.. పలు చోట్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను కూడా పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. సర్పంచ్ ల ధర్నాకు అనుమతి ఇవ్వకపోవడం, ముందస్తు అరెస్టులకు నిరసనగా జిల్లా, మండల కేంద్రాల్లో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తు నిరసనలు చేపట్టాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.ధర్నా చౌక్ వద్ద సర్పంచుల ధర్నాకు పోలీసులు అనుమతి ఇవ్వలేదు. అనుమతి నిరాకరించినా ధర్నా చేస్తామని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని టీపీసీసీ ఇప్పటికే హెచ్చరించింది. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కిసాన్ సెల్ నేత కోదండరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, అద్దంకి దయాకర్ డీసీసీ ప్రెసిడెంట్స్ ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.

**ఖైరతాబాద్ కార్పొరేటర్ అరెస్ట్**

రేవంత్ రెడ్డిని కలిసేందుకు వెళ్లిన ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు.

**రంగారెడ్డి జిల్లా :** మైలర్ దేవ్ పల్లిలో ముందస్తుగా పోలీసులు కాంగ్రెస్ పార్టీ నాయకులను
అరెస్ట్ చేశారు. అర్ధరాత్రి సమయంలో ఇంట్లో నుంచి కాంగ్రెస్ పార్టీ మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ధనంజయతో పాటు సీనియర్ నాయకులను పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీసుల తీరుపై కాంగ్రెస్ నాయకులు మండిపడుతున్నారు.

**కరీంనగర్ జిల్లా :** వీణవంక మండలంలో కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు.

# ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడిగా తోట చంద్రశేఖర్

-మొదటి పేజీ తరువాయి

ఏపీలోనూ బీఆర్ఎస్ కు మంచి స్పందన లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సంక్రాంతి తర్వాత ఏపీ బీఆర్ఎస్ ఆఫీసు.. తన ఆఫీసు కంటే బిజీ
అయితదని ఆయన వ్యాఖ్యానించారు. మాజీ ఐఏఎస్ తోట చంద్రశేఖర్ మీద పెద్ద బాధ్యత పెట్టామని.. దానికి ఆయన న్యాయం చేస్తారని కామెంట్ చేశారు. ఏపీ ప్రజలు కూడా బీఆర్ఎస్ మహా యజ్ఞంలో పాలుపంచుకోవాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. ఏపీ మాజీ మంత్రి రావెల కిశోర్ తనతో పాటు ఏపీలో, దేశవ్యాప్తంగా బీఆర్ఎస్ విస్తరణలో
పాలుపంచుకుంటారని చెప్పారు. "కాన్షీరాం భావజాలాన్ని బాగా అర్థం చేసుకున్న వ్యక్తి రావెల కిశోర్. దేశంలోని దళిత వర్గం అవసరాల గురించి ఆయనకు మంచి అవగాహన ఉంది" అని పేర్కొన్నారు. "ఏపీలో కూడా మేమే కర్తలం.. మేమే ధర్తలం అనేలా బీఆర్ఎస్ శ్రేణులు ముందుకు సాగాలి. ఏపీలోనూ అచ్చమైన ప్రజా రాజకీయాలు ప్రారంభం కావాలె. . తెలంగాణ గడ్డపై నుంచి దేశవ్యాప్తంగా ప్రసరించే వెలుగు దివ్వె, చైతన్య జ్యోతి బీఆర్ఎస్" అని కేసీఆర్ అన్నారు. "కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానిది ప్రైవేటైజేషన్.. మాది నేషనలైజేషన్.. విశాఖ ఉక్కును ఇప్పుడు ప్రైవేటుప రం చేసినా.. మేం దాన్ని మళ్లీ ప్రభుత్వపరం చేస్తం.. కేంద్ర సర్కారు నిరంకుశంగా వ్యవహరించి ప్రభుత్వానికి చెందిన లక్షల కోట్ల ప్రజల ఆస్తులను వేల కోట్లకే అమ్మేసింది" అని కేసీఆర్ మండిపడ్డారు. సంక్రాంతి తర్వాత దేశంలోని 7 నుంచి 8 రాష్ట్రాల్లో బీఆర్ఎస్ ఉరుకులు పరుగులు మొదలైతయని స్పష్టం చేశారు. " దేశంలోని 6 లక్షల పైచిలుకు గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ కమిటీలు ఏర్పడాలి. సంక్రాంతి తర్వాత కమిటీల ఏర్పాటుకు సంబంధిం చిన కార్యాచరణను ప్రారంభిస్తం. దేశంలోని అన్ని నియోజకవర్గాల్లో సమాంతరంగా నడుస్తం" అని కేసీఆర్ వెల్లడించారు.

# టీనేజ్‌లో గాంధీని విమర్శించేవాడిని

-మొదటి పేజీ తరువాయి

పలు అంశాలపై ఇద్దరు చర్చించారు. ఈ వీడియోని రాహుల్ గాంధీ తన యూట్యూబ్ ఛానెల్‌లో అప్‌లోడ్ చేశారు. తన తండ్రి కాంగ్రెస్‌కు చెందిన వ్యక్తి అని, తాను టీనేజ్ లో ఉన్నప్పుడు మహాత్మా గాంధీని విమర్శించేవాడినని, ఏళ్లు గడిచే కొద్దీ ఆయనపై అభిమానం పెరిగిందని కమల్ తెలిపారు. మహాత్మాగాంధీకి క్షమాపణ చెప్పాలనే ఆలోచన వల్లే హే రామ్ అనే చిత్రాన్ని తీసినట్లుగా ఈ సందర్భంగా కమల్ వెల్లడించారు. అలాగే మత సామరస్యం గురించి కమల్ మాట్లాడుతూ.. అన్ని వర్గాలతో కలిసిన సమాజమే అభివృద్ధి చెందుతుందని అంతా అర్థం చేసుకోవాలని సూచించారు.

**చైనా... రష్యా వైఖరినే ఫాలో అవుతోంది**

ఉక్రెయిన్‌పై రష్యా వ్యవహరించిన తీరునే భారత్‌తో చైనా అవలంబిస్తోందని రాహుల్ గాంధీ అన్నారు. "పాశ్చాత్య దేశాలతో బంధం పెంచుకోవాలని చూస్తే ఉక్రెయిన్ భౌగోళిక స్వరూపాన్ని మార్చేస్తామని రష్యా హెచ్చరించింది. చైనా కూడా అంతే. భారత్ జాగ్రత్తగా వ్యవహరించకుంటే లద్దాఖ్, అరుణాచల్ ప్రదేశ్ లను ఆక్రమిస్తాం అంటోంది" అని అన్నారు.

# వైభవంగా వైకుంఠ ఏకాదశి

-మొదటి పేజీ తరువాయి

అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, విద్యుత్తు శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ తదితరులు స్వామివారిని దర్శించుకొన్నారు. ధర్మపురిలో ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ స్వామివారిని దర్శించుకున్నారు. వనపర్తిలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, అలంపూర్ క్షేత్రంలోని జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ దర్శించుకొన్నారు. కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి తిరుమలలో ఉత్తర ద్వారం గుండా శ్రీవారి దర్శనం చేసుకొన్నారు.

**రెండు కిలోల కిరీటం**

సిద్దిపేటలోని మోయిన్‌పురా వేంకటేశ్వర స్వా మి ఆలయంలో సోమవారం ఉదయం 5 గంటలకు ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నారు. స్వామి వారికి రెం డు కిలోల బంగారు కిరీటాన్ని సమర్పించారు.

# సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ చలో గోద్రి పోస్టర్ ఆవిష్కరణ



**సూర్యాపేట, ):** సంత్ శ్రీ సేవలాల్ సేన తరపున జనవరి 2వ తేదీన గిరిజన శక్తి అద్వర్యంలోవెంకటేష్ నాయక్ గిరిజన శక్తి రాష్ట్ర నాయకులు, సూర్యాపేట జిల్లా కేంద్రంలో పోస్టర్ ను విడుదల చేశారు. అఖిల భారతీయ బంజారా కుంభమేళ పోస్టర్ ఆవిష్కరణను చేసి బంజారా బిడ్డలు, బంజారా జాతిని ప్రేమించే ఏ కులం ఏ మతం వారు అయినా పాల్గొని కుంభమేళా కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొని గోర్ బంజారాల ఆచార వ్యవహారాలు, జీవన పద్ధతులు తెలుసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ధర్మ జాగరణ పూర్తి సమన్వయ కార్యకర్త చిరంజీవి నాయక్, గిరిజన యువ నాయకులు తరుణ్ నాయక్ పాల్గొన్నారు.

# తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీకి కొత్త ఛైర్మన్

**హైదరాబాద్ :** తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ గా డాక్టర్ ఈడిగ ఆంజనేయ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. నియామకానికి సంబంధించిన పత్రాన్ని ప్రగతి భవన్ లో ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ఆంజనేయ గౌడ్ అందుకున్నారు. ఈ సందర్భంగా తనను స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మగా నియమించిన ముఖ్యమంత్రికి ఆంజనేయ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ కొత్తగా ఏర్పాటైన తర్వాత 2016లో రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడిగా ఆంజనేయగౌడ్ బాధ్యతలను నిర్వహించారు. ఆయన ఉస్మానియా యూనివర్శిటీ నుంచి న్యాయశాస్త్రంలో పీహెచ్డీ చేసి, డాక్టరేట్ ను అందుకున్నారు.

# మళ్లీ రాజకీయాల్లోకి రాను, వాటిలో జోక్యం చేసుకోను

తాను చాలా ముందుగా రిటైరైపోయానేమోనని అనిపిస్తోందని భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. అయినప్పటికీ రాజకీయాల్లో తనకెలాంటి అసంతృప్తి లేదని స్పష్టం చేశారు. తాను మళ్లీ రాజకీయాల్లోకి రానని, వాటిలో జోక్యం చేసుకోనని తేల్చి చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లో బూతుల రాజకీయాలు పెరిగిపోవడంపై వెంకయ్య ఆవేదన వ్యక్తంచేశారు. ఈ పరిణామాన్ని దిగజారుడుతనానికి పరాకాష్ఠగా ఆయన అభివర్ణించారు. దీన్ని ప్రజలు గమనించాలన్నారు. ఇలాంటి భాష మాట్లాడే వారిని మళ్లీ గెలవనివ్వకుండా ప్రజలే తీర్పు చెప్పాలని ఆయన 'ఓపెన్ హార్ట్ విత్ ఆర్కే' ప్రోగ్రాంలో ఆకాక్షించారు. ప్రస్తుతం రాజకీయాలు పూర్తిగా మారిపోయాయని అన్నారు. కేరక్టర్, కేలిబర్, కెపాసిటీ, కాండక్ట్ అనే నాలుగు 'సీ'లు రాజకీయాల్లో ఉండాలని తాను తరచూ చెబుతుంటానని వెంకయ్య తెలిపారు. కానీ ఇప్పుడు క్యాస్ట్, కమ్యూనిటీ, క్యాష్, క్రిమినాలిటీ అనే నాలుగు 'సీ'లు రాజకీయాల్లోకి వచ్చాయన్నారు. మొత్తం రాజకీయాలను ఇవే ప్రభావితం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఉత్తరాది రాష్ట్రాల్లో కులం పేరు చెప్పి అధికారంలోకి వచ్చారని అన్నారు. కానీ అలాంటి ప్రభుత్వాలు ఎక్కువ కాలం నిలబడలేదని అన్నారు. ఇలాంటి రాజకీయం చేసేవాళ్లను ప్రజలు బ్యాలెట్ పేపరుతో ఓడించాలని, అప్పుడే వాళ్లు కళ్లు తెరుస్తారని అభిప్రాయపడ్డారు. ఇక, తనకు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులపై ఏ మాత్రం ఆసక్తి లేదని వెంకయ్య స్పష్టం చేశారు.

# పంజాబ్ సీఎం నివాసం వద్ద బాంబు గుర్తింపు

-మొదటి పేజీ తరువాయి

అందించారు. హుటాహుటీన సీఎం నివాసం వద్దకు చేరుకు న్న బాంబు స్క్వాడ్ ఆ బాంబును స్వాధీనం చేసుకుంది. భారత సైన్యం పశ్చిమ కమాండ్ అధికారులు కూడా ఈ ఘటనపై దృష్టి సారించారు. ఈ సాయంత్రం ఓ బోరుబావి యంత్రం ఆపరేటర్ ఈ బాంబును గుర్తించి సమాచారం అందించడంతో ఇది వెలుగులోకి వచ్చింది. ఆ సమయంలో పంజాబ్ సీఎం భగవంత్ మాన్ తన నివాసంలో లేరు. ఆ బాంబు ఎక్కడి నుంచి వచ్చిందన్న దానిపై దర్యాప్తులో తేలుతుందని అధికారులు వెల్లడించారు.

# ఇకపై కేసీఆర్ తెలంగాణకు పరాయివాడు, కిరాయివాడు

-మొదటి పేజీ తరువాయి

'రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్' పేరిట ధర్నాకు పిలుపుని చ్చింది. అయితే రేవంత్ ను పోలీసులు గృహనిర్బంధం చేయగా, ఆయన ధర్నాకు వెళ్లేందుకు ప్రయత్నించడంతో అరెస్ట్ చేసి పీఎస్ కు తరలించారు. రేవంత్ మాట్లాడుతూ, రాష్ట్రంలో బీహార్ అధికారుల రాజ్యం నడుస్తోందని అన్నారు. తెలంగాణతో టీఆర్ఎస్ కు ఇప్పటిదాకా పేరు బంధం ఉండేదని, ఇప్పుడు పార్టీ పేరు మార్చడంతో ఆ బంధం తెగిపోయిందని తెలిపారు. ఇకపై కేసీఆర్ తెలంగాణకు పరాయివాడు, కిరాయివాడు అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్, బీజేపీలు సమస్యను పక్కదారి పట్టిస్తున్నాయని విమర్శించారు. రూ.35 వేల కోట్ల పంచాయతీ నిధులు కొల్లగొట్టి మేఘా, ప్రతిమ సంస్థలకు చెల్లింపులు చేస్తున్నారని ఆరోపించారు. సర్పంచుల ఖాతాల్లో వెంటనే నిధులు జమ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం ఇస్తున్న నిధులను వేరే పథకాలకు మళ్లిస్తున్నారని, పంచాయతీల నిధులను పంచాయతీలకే ఇవ్వాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. నిధుల కోసం సర్పంచులు బిచ్చమెత్తుకునే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, ధర్నా నేపథ్యంలో ఇవాళ గాంధీభవన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. ధర్నా చౌక్ కు వెళ్లేందుకు కాంగ్రెస్ నేతలు ప్రయత్నించగా, పోలీసులు వారిని అడ్డుకున్నారు. అయితే కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు గేట్లు దూకి వెళ్లేందుకు యత్నించారు. ఈ సందర్భంగా అక్కడ పోలీసులు, కాంగ్రెస్ శ్రేణులకు మధ్య తోపులాట చోటుచేసుకుంది.

# ఘనంగా భాస్కర్ రావు జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లి, ):** బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు జన్మదిన వేడుకలను అభిమానులు, మిత్రులు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా జరగాయి. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కట్ చేసి పంచి పెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ అభిమానుల మధ్య తన పుట్టినరోజు జరుపుకోవడంపై ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంజీవరెడ్డి, రాజు పటేల్, రాజయ్య, చంద్రకాంత్ రావు, కాశీనాథ్ యాదవ్, రమేష్, అరవింద్, మాచర్ల భద్రయ్య, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండోనేషియాలో భూకంపం..

-మొదటి పేజీ తరువాయి

భూ మికి 10 కిలోమీటర్ల లోపల భూ కంప కేంద్రం ఉన్నట్లు పేర్కొంది. ఈ భూకంపంలో ఎవరికీ గాయా లు కాలేదని స్పష్టం చేసింది. ఇక మన దేశంలోని హర్యానాలో ఉన్న ఝుజ్జర్ ప్రాంతంలో జనవరి 1న వేకువజామున 1.19 గంటలకు భూకంపం వచ్చింది. ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్ లలోనూ భూప్రకంపనలు సంభవించాయి.

# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ






- నిరుపేద కుటుంబాలకు నిలువెత్తు ధైర్యం కెసిఆర్
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం పని చేస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.సోమవారం యాచారం మండల తాసీల్దార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే విచ్చేశారు.
మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 52 మంది లబ్ధిదారులకు 52,06,032 రూపాయల విలువ చేసిన కళ్యాణలక్ష్మీ - షాదిముబారక్ చెక్కులను %డ% 19మంది లబ్ధిదారులకు 6,64,000/- రూపాయల విలువ చేసిన ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు ఇప్పటివరకు మండలంలోని 1,674 మంది 16,75,94,184 రూపాయలు కల్యాణ లక్ష్మీ - షాదీ ముబారక్ పథకం ద్వారా లబ్ధి పొందినట్లు తెలిపారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందని గుర్తు చేశారు. ఎన్నికల ముందు కేసీఆర్ ఇచ్చిన అన్ని హామీలను నెర వేర్చారని అన్నారు. ఆసరా ఫింఛన్, రైతుల కోసం రైతు బంధు. రైతు భీమా, 24 గంటలు ఉచిత కరెంట్, పేదల కోసం షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి వంటి అనేక పథకాలను అర్హులైన ప్రజలు ఆస్వాదిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుకన్య బాషా, జడ్పిటిసి జంగమ్మ యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణ రెడ్డి,సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షులు కంబాలపల్లి ఉదయశ్రీ,మొండిగౌ రెల్లి సర్పంచ్ బండిమీది కృష్ణ మాదిగ, బి ఎన్ రెడ్డి ట్రస్ట్ చెర్మెన్ బిలకంటి శేఖర్ రెడ్డి, తెరాస మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్ , తహశీల్దార్ సుచరిత,వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపిటిసి లు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా అరెస్టు.

- అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలింపు.



**మహబూబాబాద్ :**మహబూబాబాద్ జిల్లాగూడూరు మండల కేంద్రంలో గూడూరు కాంగ్రెస్ నాయకులు ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు. వచ్చిన గ్రామ పంచాయితీ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం కాజేసిందని ధర్నా కు వెళ్ళడానికి ఉన్న నాయకుల్ని గూడూరు పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది.
అరెస్టయిన వారిలో
గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి స్వామి
మండల నాయకులు బుడిగే సతీష్, బీరం శ్రీపాల్ రెడ్డి, వార్డు సభ్యులు రాసమల్ల యాకయ్య, అనుబంధ సంఘాల నాయకులు మండల మల్లేష్, సయ్యద్, మండల సీనియర్ నాయకులు రాసమల్ల రాములు, కృష్ణ మరియు తదితరులు ఉన్నారు.

## పిట్లం ఎస్సైకి ఘనంగా సన్మానం.




కామారెడ్డి జిల్లా పిట్లం మండల సబ్ ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్ రామయంపేటకు బదిలీ అయ్యారు. సందర్భంగా ప్రజా ప్రతినిధులు మరియు బీసీ సంఘం నాయకులు ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా వీడ్కోలు పలికి శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ, రెండు సంవత్సరాలుగా పిట్లం మండల ప్రజలకు సేవలందించి ప్రజల పట్ల స్నేహపూర్వకంగా మెదులుకొని ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించారనీ ప్రజల మన్ననలు పొందాలని ఎక్కడికి వెళ్ళినా మంచి పేరు తెచ్చుకోవాలని ఇంకా పై స్థాయిలోకి చేరుకోవాలని కోరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో, పిట్లం మండల ఎంపీపీ కవిత విజయ్, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి, తెరాస నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మంచి శశిధర్, బుడాల నవీన్ కుమార్, మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కే యాదగిరి, మరియు పిట్లం మండల బీసీ సంఘం అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, మరియు రవి, ప్రెస్ క్లబ్ సభ్యులు భూమయ్య, మహబూబ్, సలీం, రవికుమార్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## కోర్టులో కేసు తీర్పు రాకముందే చేపలు పడితే కఠిన చర్యలు తప్పవు.

- కలెక్టర్ కు తెలియజేస్తా :ఎమ్మార్వో అశోక్.





**మహబూబాబాద్ :**గూడూరు మండలంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సొసైటీ సభ్యులు మరియు మహిళా సభ్యుల ఆధ్వర్యంలో గౌరవ తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం చేపల చెరువులపై ముదిరాజులైన మాకు హక్కు కల్పించిన, ఎస్టీ కోయవారు వాటిని కాలరాస్తూ అక్రమంగా చేపలు పడుతుండగా అట్టి విషయంపై గూడూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది.మరియు గూడూరు ఎమ్మార్వో అశోక్ కు మెమొండరం ఇవ్వడం జరిగింది.దానికి స్పందించిన ఎస్ఐ ధిలిప్ కోర్టు లో కేసు పరిష్కారం అయ్యేవరకు ఎవరు చేపలు పట్టకూడదని అక్రమంగా పట్టినచో వారిపై కేసు నమోదు చేస్తామని చెప్పారు.ఎమ్మార్వో అశోక్ కలెక్టర్ కు మీ అభ్యర్థన తెలియజేస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు, సొసైటీ ప్రెసిడెంట్ పాండవుల మల్లయ్య , పెద్ద మనుషులు బలుసుకూరి లక్ష్మీనారాయణ, గౌడుగు బిక్షపతి, పేసరి శివ, బండారి.కుమార్ స్వామి, భాష. బోయిన, రవి.చంటి స్వామి, అన్నబోయిన.దేవేందర్, ఏదుల.నరసయ్య, చిన్నబోయిన.లక్ష్మణ్,బండరీ.యుగేందర్ ఇండ.రజిత బల్సుకురి.కమలమ్మ యాట. శీను పిట్టల. రాజు రంజిత్, సారయ్య, రాములు, మునేష్, బల్సుకురి.సంపత్, నరసయ్య కుల సంఘ సభ్యులు మహిళా సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగిస్తున్న విద్యుత్ శాఖ

మండల కేంద్రంలోని బొమ్మలపల్లి సెక్షన్ ఉన్న విద్యుత్ శాఖ ఆటోమేటిక్ స్టార్టర్లను వాడుతున్న రైతుల పొలాల వద్దకు వెళ్లి మీటర్లను తొలగిస్తున్నారు బొమ్మనపల్లి పరిధిలో ఉన్న సంపత్ నగర్ కొత్త తండా గ్రామాల రైతుల పొలం వద్దకే వెళ్లి అనాధికారికంగా వాడుతున్న మీటర్లను తొలగిస్తున్నారు రైతులు కెపాసిటర్లను అమర్చుకోవాలని లేనియెడల ప్రతిరోజు విద్యుత్ శాఖ పరివేక్షణ చేస్తారు ఈ కార్యక్రమంలో బొమ్మనపల్లి ఏఈ బుజ్జి కన్నయ్య లైన్ మెన్ దేవ్ సింగ్ వసీం షకిల్ చరణ్ పాల్గొన్నారు

## సీనియర్ జర్నలిస్టు గడ్డి.యాకన్న తల్లి దశదిన కర్మకు హాజరయిన దళిత జర్నలిస్టులు సంఘం.

గూడూరు న్యూస్ ఇండియా రిపోర్టర్ ఎల్లంకి. వెంకటేష్, గోలి గోపాల్



**మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల దళిత జర్నలిస్టులు లు ఎల్లంకి. వెంకటేష్, గోలి. గోపాలు ల వారి తోటి జర్నలిస్టు అయిన గడ్డి.యాకన్న సాక్షి సీనియర్ జర్నలిస్టు నర్సింహులపేట వాస్తవ్యులు వారి అమ్మగారి పది రోజుల క్రితం ఆకలమరణం చెందారు. విషయం తెలుసుకుని దళిత జర్నలిస్టులందరం కలిసి వారి అమ్మగారి దశదిన కర్మకు వెళ్లి వారికి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, దళిత జర్నలిస్టు సంఘం తరపున అండగా ఉంట్టుదని తెలియజేస్తూ ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కిరణ్, ప్రసాద్,రాంచంద్రు,లచ్చన్న, శ్రీను,యాకన్న, వెంకటేష్, గోపాల్, విక్కీ, శ్రీను, మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టానికి కేంద్ర ప్రభుత్వం ఉరి



చట్ట రక్షణ కోసం రాబోయే రోజుల్లో ఉపాధి హామీ కూలీలు పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని
తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం 3వ రాష్ట్ర మహా సభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది.
తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పి అంజయ్య సోమవారం సాగర్ రోడ్ పక్కల పనిచేస్తున్న కూలీలను కలిసివారితో మాట్లాడుతూ 2022 సంవత్సరంలో పని చేసిన కూలి డబ్బులు ఇప్పటికి రాకపోవటంతో వందలాది కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకొంటున్నారు.
ఉపాది హామీ చట్టాన్ని తీసి వేసే కుట్ర కేంద్ర బీజేపీ ప్రభుత్వం చేస్తుంది. అందుకే డబ్బులు సకాలంలో ఇవ్వక పోవడం చట్టం లో కొత్త మార్పులు రెండు పూటలు ఉదయం సాయంత్రం పని చేయాలనీ రెండు పూటలు ఫోటోలు తీయాలని గ్రామంలో 20 పనులు మాత్రమే చేయాలనీ ఒకపని పూర్తి ఐన తర్వాతనే మరో పని చేయాలనీ నిబంధన తీసుక రావడం ఉపాధి హామీ పని తీసి వేయడంలో కుట్ర %శ్రీ%లో భాగమే కాబట్టి ఈ చట్టాన్ని రక్షించుకోవాల్సిన అవసరం మన పైన ఉంది.పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి.ఉపాధి హామీ చట్టంలో తెచ్చిన మార్పులు రద్దు చేయాలి.పాత పద్ధతినే కొన సాగించాలి.కేరళ ప్రభుత్వం ఇస్తున్న ట్లు రోజు కూలి 800 రూపాయలు ఇయ్యాలి.సంవత్సరానికి 200 రోజులు పని కాల్పించాలి. భాడ్జెట్ పెంచాలి.
ఉపాధి కూలీలా సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కూలీలు తదితరులు ఉన్నారు.

## టి యు డబ్ల్యు ఐజే యు డివిజన్ మహాసభ విజయవంతం చేయండి .



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం జిల్లా కార్యవర్గ సభ్యులు జక్కిరెడ్డి మల్లారెడ్డి, డొంకన చంద్రశేఖర్ సోమవారం బూర్గంపాడు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మణుగూరు మండలం తో గూడెం గ్రామంలో శివం ఫంక్షన్ లో జరిగే టి యు డబ్ల్యు ఐజేయు డివిజన్ మహాసభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు .
మిత్రులందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు ఈనెల3 వ తేదీన టి యు జె ఎస్ యూనియన్ డివిజన్ మహాసభ మణుగూరు లోని తోగ్గూడెం గ్రామంలో గల శివం ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటలకు ప్రారంభం కాబోతుంది కావున మిత్రులంతా ఈ మహాసభకు తప్పనిసరిగా హాజరు కావాల్సిందిగా విజ్ఞప్తి యూనియన్ సభ్యులకు చేశారు.
ఈ మహాసభలో జర్నలిస్టుల సమస్యలు ఇళ్ల మంజూరు స్థలాల కేటాయింపు తదితర అంశాలపై చర్చ జరుగుతుందని పేర్కొన్నారు. డివిజన్ మహాసభకు ప్రతి ఒక్కరు హాజరై ఈ మహాసభ విజయవంతం చేయాలని కోరారు

## కాంగ్రెస్ కమిటీ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు



తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను కెసిఆర్ ప్రభుత్వం దారి మళ్ళీస్తు రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఇవ్వాలిసిన నిధులను ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తునందుకు వ్యతిరేకంగా సర్పంచ్ ల సమస్యలకు మద్దతుగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాకు పిలుపునిచ్చిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో సర్పంచుల నిధులు వారి విధులు గురించి నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వం అడ్డుపడడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన పిలుపుమేరకు అధికార దుర్వినియోగంతో అడ్డుకున్నారు. ఆ పిలుపుతో అప్రమత్తమైన అధికార పార్టీ నాయకులు పోలీస్ వ్యవస్థని అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను హౌస్ అరెస్ట్ చేయడం జరిగింది.సోమవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులను కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది.
ఇలాంటి అరెస్టులు ఎన్ని చేసినా ప్రజా ఉద్యమాన్ని ఎవరు ఆపలేరు అని అధికార పార్టీ ఎన్ని కుట్రలు చేసినా ప్రజల తరఫున తమ గలాన్ని వినిపిస్తామని ప్రజలకు తోడుగా ఉంటామని ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి తెలిపారు.ప్రజా ఉద్యమాన్ని ఎంత అణచివేస్తే అంతకు రెండింతలు ఉవ్వెత్తున ప్రజా ఉద్యమం మొదలవుతుంది అని అధికార పార్టీని హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గౌని బాలరాజ్ గౌడ్, కొత్త కుర్మా శివకుమార్, మర్రి రాంరెడ్డి, మహేందర్ రెడ్డి ,భద్రయ్య గోపాల్, దర్శన్ ,యాదగిరి మరియు నాయకులు పాల్గొన్నారు.

## టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్



**కుత్బుల్లాపూర్ :**రాష్ట్రంలోని సర్పంచ్ల సమస్యలపై ధర్నాచౌక్ వద్ద ఇవాళ కాంగ్రెస్ ఆందోళనకు పిలుపునిచ్చిన నేపథ్యంలో. ముందుగానే రేవంత్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసి నిర్బందించారు.ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగానే హౌస్ అరెస్ట్ చేయడంపై రేవంత్ రెడ్డి అక్రమ అరెస్టును అడ్డుకోవడానికి వెళ్లిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు నంది కంటి శ్రీధర్ మరియు టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ని పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది.

## ఘనంగా లయన్స్ గవర్నర్ జన్మదిన వేడుకలు

● లయన్స్ గవర్నర్ కన్నా పరశురాములు జన్మదిన సందర్భంగా లక్ష యాభై వేల రూపాయల నోట్ బుక్స్ పంపిణీ




పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు సహకరించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని లయన్స్ గవర్నర్ కన్నా పరశురాములు అన్నారు.సోమవారం ఆయన జన్మదిన సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 4వ రీజియన్ కు చెందిన క్లబ్ ల ద్వారా లక్ష యాభై వేల రూపాయల విలువగల 6000 ఉచిత నోటుబుక్స్ పంపిణీ చేయడం అభినందనియమన్నారు.
ఈ సంవత్సరము ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వివిధ క్లబ్ ల ద్వారా 4000 స్కూల్ బ్యాగులు విద్యార్థులకు అందించడంతో పాటు ఈ రీజియన్ లోని క్లబ్ లు చేస్తున్న సేవా కార్యక్రమంలను కొనియాడుతూ, గత సోమవారం నిర్వహించిన ఈ రీజియన్ కు చెందిన సేవా శ్రీ రీజియన్ మీట్ విజయవంతం చేయడం లో ప్రతి ఒక్కరి కృషని అభినందించారు. రీజియన్ 4 క్లబ్ ల భాద్యుల ఆధ్వర్యంలో గవర్నర్ కన్నా పరశురాములు జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించుకొన్నారు.
రీజియన్ చైర్మన్ కటంగూరు రాంగోపాల్ రెడ్డి అధ్యక్షతవహించి మాట్లాడుతూ గవర్నర్ లయన్ కన్నా పర్శరాములు గారి పుట్టినరోజు సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ క్లబ్ ల ద్వారా రక్తదాన శిభిరంలు, హాస్పిటల్లో పండ్లు బ్రేడ్ పంపిణీ, అన్నదాన కార్యక్రమంలు, దయాబేటిక్ క్యాంప్స్ నిర్వహిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమం లో జోన్ చైర్మన్ లు బొమ్మినేని నర్సింహా రెడ్డి, జన్నపురెడ్డి రాజిరెడ్డి,
ట్రైసిటీ ఎక్సటెన్షన్ చైర్మన్ రేవూరి రమణా రెడ్డి, పూర్వ రీజియన్ చైర్మన్ ప్రో. వై. రంగా రెడ్డి, అభయ, సేవామిత్ర, ట్రై సిటీ అధ్యక్షులు తాడూరి రేణుక, వై రాఘవేందర్ రెడ్డి, గుండా వాసుదేవ్, సహాసి క్లబ్ కోశాధికారి కవిత, ప్రో. మిట్ట రాంచంద్రా రెడ్డి, ఏటూరి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత డబ్బులతో శివాలయ పైకప్పు (స్లాపు)

● రైతుసేవా సహకార సంఘం అధ్యక్షుడు లెక్కల విట్టల్ రెడ్డి



**ఎల్బీనగర్** : గౌరెల్లి గ్రామంలో స్వయంభూ స్వర్ణగిరి లక్ష్మీ నరసింహా స్వామి పక్కన ఉన్న శివాలయం పునర్నిర్మాణంలో భాగంగా సోమవారం రోజున బాటసింగారం రైతుసేవా సహకార సంఘం అధ్యక్షుడు లెక్కల విట్టల్ రెడ్డి సొంత డబ్బులతో శివాలయ పైకప్పు (స్లాపు) వేయించడం జరుగుతుంది. కావున గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు, ఆ భగవంతుడు మీకు మీ కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలిగించాలని కోరుకుంటున్నాము.ఈ కార్యక్రమంలో గౌరెల్లి గ్రామ సర్పంచ్ తుడుము మల్లేష్, దేవాలయ కమిటీ చైర్మన్ శంకర్ యాదవ్, వైస్ చైర్మన్ గ్యార ఆదిస్వామి, గ్రామ శాఖ అధ్యక్షుడు యాదగిరి, ఉపాధ్యక్షుడు వెంకటేష్, మండల్ ఎస్సీసెల్ అధ్యక్షుడు నల్లోల పాండు, కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు, ఎవరైనా స్వామివారికి విరాళాలు గానీ సేవా రూపంలో గానీ స్వామి వారికి సేవ చేసుకోవాలని ఉన్నవారు దేవాలయ కమిటీ సభ్యులను సంప్రదించగలరని తెలియజేయుచున్నాము.

## ఎమ్మెల్యే శంకర్ నాయక్ కు శుభాకాంక్షలు తెలియజేసిన దళిత జర్నలిస్టుల సంఘం.





మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ కు జిల్లా దళిత జర్నలిస్టుల సంఘం ఆయనకు బొకే ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఎమ్మెల్యేగా పోటీ చేసి ప్రతిక్షణం ప్రజల కోసం పాటుపడే మహోన్నత నాయకుడు శంకర్ నాయక్ మాత్రమే అని దళిత జర్నలిస్టుల సంఘం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ జర్నలిస్టులు స్టాఫ్ రిపోర్టర్లు మండల రిపోర్టర్లు బ్యూరో రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు

# రామనామస్మరణతో మారుమ్రోగిన గోదావరి

● సహకరించిన ప్రజా ప్రతినిధులను, పాత్రికేయులను, జిల్లా ప్రజలను, అధికారులను, అనధికారులకు
● అభినందించినా కలెక్టర్ అనుదీప్



**భద్రాద్రి కొత్తగూడెం:** ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు దిగ్విజయంగా ముగియడం పట్ల జిల్లా కలెక్టర్ అనుదీప్ అందరికి అభినందనలు తెలిపారు. ఉత్సవాలు విజయవంతంపై సోమవారం కలెక్టర్ ఒక ప్రకటన జారీ చేశారు. ఉత్సవాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా నిర్వహించుటలో సహకరించిన ప్రజా ప్రతినిధులను, పాత్రికేయులను, జిల్లా ప్రజలను, అధికారులను అనధికారులకు ఆయన అభినందించారు. నూతన సంవత్సరం సందర్భంగా ఉత్సవాలు వీక్షించేందుకు వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున భక్తులు భద్రాచలం విచ్చేసారని చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన విధులను సమన్వయంతో నిర్వహించి విజయవంతం చేశారని చెప్పారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించి భక్తుల మన్ననలు పొందేలా ఏర్పాట్లు చేశారని, తద్వారా ఉత్సవాలు వైభవంగా నిర్వహించుకున్నామని ఆయన హర్షం వ్యక్తం చేశారు. అన్ని శాఖల అధికారులు సిబ్బంది భాగస్వామ్యంతో భక్తులు ఇబ్బందులకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. పారిశుద్ధ్య కార్మికులు ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగిస్తూ పట్టణాన్ని పరిశుభ్రం చేశారని వారి సేవలను ఆయన కొనియాడారు. 1వ తేది ఆదివారం సాయంత్రం జరిగిన స్వామివారి తెప్పోత్సవం, మిరిమిట్లు గొలిపేలా వివిధ రంగులతో పేల్చిన బాణసంచాలతో భక్తులు భక్తి పారవశ్యంతో పరవశించిపోయారని, గోదావరి ఆసాంతం రామనామస్మరణతో మారుమ్రోగిందని చెప్పారు. భక్తులు చేసిన డోలు వాయిద్యాలు, కోలాటం మరింత శోభను సంతరించుకున్నాయని చెప్పారు. భద్రాచలం పట్టణం మొత్తం పండుగ శోభను సంతరించుకున్నట్లు చెప్పారు. రక రకాల విద్యుత్ దీపాల అలంకరణతో దేవస్థానం దేదీప్యమానంగా వెలుగుగొందినట్లు చెప్పారు. సోమవారం జరిగిన వైకుంఠ ద్వార దర్శనంతో ఉత్తర ద్వారంలో స్వామి వారి దర్శనాన్ని వీక్షించేందుకు పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులు జై శ్రీరాం అంటూ భక్తితో మైమరచి పోయారని చెప్పారు. తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శన కార్యక్రమాలు వీక్షణకు వచ్చిన భక్తులు యంత్రాంగం చేసిన ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తం చేరారని చెప్పారు. సెక్టారులలోని భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా పర్యవేక్షణకు ప్రతి సెక్టారుకు జిల్లా అధికారితో పాటు ఇద్దరు అధికారులను నియమించినట్లు చెప్పారు. భక్తులు జిల్లా యంత్రాంగం సలహాలు సూచనలు పాటించి, చక్కటి సహకారాన్ని అందించి ఉత్సవాలు విజయవంతం కావడానికి సహకరించారని ఆయన చెప్పారు.

## ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగిస్తున్న విద్యుత్ శాఖ



**టేకులపల్లి:** మండల కేంద్రంలోని బొమ్మలపల్లి సెక్షన్ ఉన్న విద్యుత్ శాఖ ఆటోమేటిక్ స్టార్టర్లను వాడుతున్న రైతుల పొలాల వద్దకు వెళ్లి మీటర్లను తొలగిస్తున్నారు బొమ్మనపల్లి పరిధిలో ఉన్న సంపత్ నగర్ కొత్త తండా గ్రామాల రైతుల పొలం వద్దకే వెళ్లి అనాధికారికంగా వాడుతున్న మీటర్లను తొలగిస్తున్నారు రైతులు కెపాసిటర్లను అమర్చుకోవాలని లేనియెడల ప్రతిరోజు విద్యుత్ శాఖ పరివేక్షణ చేస్తారు ఈ కార్యక్రమంలో బొమ్మనపల్లి ఏఈ బుజ్జి కన్నయ్య లైన్ మెన్ దేవ్ సింగ్ వసీం షకీల్ చరణ్ పాల్గొన్నారు

## విద్యారంగంలో ప్రభుత్వం విఫలమైంది జాజుల శ్రీనివాస్ గౌడ్





తెలంగాణ ప్రభుత్వం విద్యారంగంలో పూర్తిగా విఫలమైందని జాజుల శ్రీనివాస్ గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు పెండింగ్ స్కాలర్షిప్స్ విడుదల కొసం ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే ఇవ్వాలి అని పల్లె నుండి పట్న వరకు విద్యార్థి పోరుయాత్ర లో భాగంగా 29 రోజు మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండల పరిధిలోని బస్ డిపో వద్ద గలా బండి కన్వెన్షన్ హాల్ లో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి విద్యార్థి సమస్యలు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు అని గత నాలుగు సంవత్సరాలు గా పెండింగ్ స్కాలర్షిప్ లు ఫీజు రియంబర్స్ మెంట్స్ ఇవ్వకుండా మెస్ చార్జెస్ పెంచకుండా ఎం ఎల్ ఏ లజీతలు పెంచుకున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు శిథిలావస్థలో గురుకుల లు ప్రభుత్వం పాఠశాల లు ఉన్న వాటిని నిర్మించాల్సిన ప్రభుత్వం కొత్త సచివాలయం కొత్త కలెక్టరేట్ లు నిర్మిస్తున్నారు అని తెలిపారు విద్యను వ్యాపారం చేసి పేద విద్యార్థుల ను విద్యకు దూరం చేస్తున్న ప్రభుత్వం వాటిని అరికట్టేందుకు ఏలాంటి చర్య లు తీసుకోకుండా విద్యను అమ్ముకునే వారిని మంత్రివర్గంలో తీసుకొని పదవులు అంటగట్టి రాష్ట్ర ను వారి చేతిలో పెట్టారు అని ఆరోపించారు ఉద్యమ సమయంలో కార్పొరేట్ విద్య వ్యవస్థ ను తెలంగాణ పొలిమేర వరకు తరిమికొడతామని మాట్లాడినటువంటి ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు అదే కార్పొరేట్ వ్యవస్థ చేతికి విద్యారంగాన్ని అప్పుజెప్పారని ప్రభుత్వ యూనివర్సిటీలను అభివృద్ధి చేసేది మర్చిపోయి ఈరోజు ప్రైవేట్ యూనివర్సిటీలకి పర్మిషన్లు తీసుకొస్తానికి ప్రయత్నం చేస్తున్నారని ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ కాలేజీల్లో ప్రభుత్వ యూనివర్సిటీల్లో చదువుకోవాలని కలలుగంటున్నటువంటి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల పిల్లలు ఈరోజు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిత్యం విద్యారంగా సమస్యలపై కొట్లాడుతూ వస్తుందని ఇకపై కూడా విద్యార్థులకు వారి సమస్యల పట్ల నిరంతరం ఉద్యమం చేయడానికి తను సిద్ధంగా ఉంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ నాయకులు విక్రమ్ గౌడ్ బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్యాంకుర్మ బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి సబితా రామబ్రహ్మం సదానందం ఆంజనేయులు శివ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి మల్లారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకురా మల్లారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు పీర్జదిగుడా నగర పాలక సంస్థ 4 వ డివిజన్ బి ఆర్ ఎస్ నాయకులు యసారం మహేష్ యసారం విఘ్నేష్ చక్కటి నవీన్ రెడ్డి తదితరులు ఈ సందర్భంగా యసారం మహేష్ మాట్లా డుతూ తన డివిజన్ అభివృద్ధి కి సహ క రిస్తూ ఎన్నో అభివృద్ధి పనులు మంత్రి చొరవతో నిర్వ హించగల్గినమూ అని ఈ నూతన సంవత్సరం లో ప్రజలు అందరు సుఖ సంతోషాలతో జీవించాలి అని ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు మంత్రి చేతుల మీదుగా నిర్వహించాలి అని కోరారు

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు సబ్ ఇన్స్పెక్టర్





జనగామ జిల్లా కొడకండ్ల మండలం ఏడునూతల గ్రామంలో రాష్ట్రస్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం విశ్వేశ్వర్,సబ్ ఇన్స్పెక్టర్ ఎల్ కొమరవెల్లి చేతుల మీదుగా ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో సిఐ మరియు ఎస్ఐ క్రీడలలో పాల్గొనడం జరిగింది,

## వృత్తి ఉపాధ్యాయ ప్రవృత్తి రచన సాహిత్యం

కోయగూడెం ఆశ్రమ పాఠశాల తెలుగు ఉపాధ్యాయునికి బోధన



టేకులపల్లిబీ కోయగూడెం ఆశ్రమ పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు బోడ నాగేశ్వరరావు ఉపాధ్యాయ వృత్తి చక్కటి పాటను రచించారు భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు మీద పాటను చక్కటి పదాలను ఉపయోగిస్తూ తెలంగాణ ఉద్యమ సమయంలో తాను చేసినటువంటి ప్రసంగాలను బేస్ చేసుకొని పాటను రచించారు పాఠశాలలో విద్యార్థులను తెలుగులో మాస్టర్ గా సేవలందిస్తూనే తాను మూడు నెలలు శ్రమించి చక్కటి పదాలతో పాటను రచించారు తర్వాత వీడియో రూపంలో చిత్రీకరించారు మూడు నెలల సమయం మరియు 30 వేల ఖర్చు వచ్చిందన్నారు తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో కేసీఆర్ చేసినటువంటి పూర్తి దయకమైన ప్రసంగాలను కృషినిబట్టి తాను పాటను పూర్తి చేశారు

## శబాష్ జెడ్పిటీసి గారు.

మండల కేంద్రము లో గాంధీ సెంటర్ లో లారీ బైక్ ను ఢీ కొట్టగా దంతాలపల్లి మండలం రామవరం గ్రామానికి చెందిన మార్త సోమయ్య (45) స్పాట్ లో చనిపోయాడు. క్షణాల్లో గాంధీ సెంటర్ జనాలతో ట్రాఫిక్ ఎక్కడికక్కడే నిల్చిపోయింది, అక్కడికి చేరుకొన్న తొర్రూరు మండలం జెడ్పీటీసీ %డ% జెడ్పీ ఫ్లోర్ లీడర్
పోలీస్ అధికారులకు సహకరించారు, మీడియా ప్రతినిధుల సమాచారం ఇచ్చి సమస్య పరిష్కారానికి చొరవ చూపిన తొర్రూరు జెడ్పీటీసీ ప్రజలు అభినందించారు...

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com